# CPI / CPI(M)

**Andhra Pradesh State Council** / **Andhra Pradesh Committee**

ప్రచురణార్థం/ప్రసారార్థం **22.12.2018**

**డిసెంబరు 28న కరువు సమస్యపై రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో జరిగే బంద్‌ను జయప్రదం చేయండి.**

రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో కరువు సహాయక చర్యలు చేపట్టడంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా సిపిఐ(యం) – సిపిఐ రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో ఈ నెల 28న (గతంలో ప్రకటించినట్లు 27న కాకుండా) ఆ జిల్లాల్లో జరుగనున్న బంద్‌ను జయప్రదం చేయాలని కోరుతున్నాము.

రాష్ట్రంలో ఎన్నడూ లేనంత వర్షాభావ పరిస్థితి నెలకొని ఉంది. కొన్ని చోట్ల అసలు పంటలు వేసే అవకాశం లేదు. కొన్ని చోట్ల నీటి సదుపాయం లేక వేసిన పంటలు నష్టపోయి రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఉన్న భూములు అమ్ముకుని వలస కూలీలుగా వెళ్లిపోతున్నారు. ఇంత జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం కనీస స్పందన లేదు. మూడు నెలల క్రితం 347 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి చేతులు దులుపుకున్నారు తప్ప ఎటువంటి సహాయ చర్యలు చేపట్టలేదు. రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ఏర్పడిన తీవ్ర కరువుపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా డిసెంబరు 28న రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో బంద్ చేయాలని వామపక్షాలు, ప్రజాసంఘాలు పిలుపునిచ్చాయి. కావున ప్రజలు, ఉద్యోగులు, వ్యాపారస్తులు, విద్యాసంస్థలు, రవాణా సంస్థలు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

అభివందనములతో

| **కె.రామకృష్ణ** | **పి. మధు** |
|---|---|
| రాష్ట్ర కార్యదర్శి | రాష్ట్ర కార్యదర్శి |